## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:279 | సోమవారం- 11 - మే- 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### రాజకీయాలు, ప్రభుత్వాల కంటే
## సమాజమే శక్తివంతం




- ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- ధ్యాన్ మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయని వ్యాఖ్య

ఢిల్లీ : రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే అత్యంత శక్తివంతమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సమాజ శక్తిని మేల్కొల్పినప్పుడే ఏ ఉద్యమమైనా విజయవంతమవుతుందని

### విజయ్ ప్రమాణ స్వీకారానికి
## భార్య, పిల్లలు గైర్హాజరు

- విజయ్ తల్లిదండ్రులు శోభ, ఎస్.ఏ. చంద్రశేఖర్, నటి త్రిష హాజరు
- విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం, పిల్లలు జాసన్ సంజయ్, దివ్య సాషాలు మాత్రం గైర్హాజరు



ఢిల్లీ : తమిళనాడు ముఖ్యమంత్రిగా అతిథుల మధ్య ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు విజయ్ . ఈ కార్యక్రమానికి విజయ్ తల్లిదండ్రులు శోభా చంద్రశేఖర్, ఎస్.ఏ. చంద్రశేఖర్, సన్నిహితులు, పార్టీ నాయకులు, మద్దతుదారులు హాజరయ్యారు. వీరితో పాటు నటి త్రిష కృష్ణన్ కూడా ఈ కార్యక్రమంలో కనిపించారు. అయితే, విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం, పిల్లలు జాసన్ సంజయ్, దివ్య సాషాలు మాత్రం హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇంత ముఖ్యమైన కార్యక్రమానికి భార్యాపిల్లలు రాకపోవడం గమనార్హం. సోషల్ మీడియా వేదికగా అనేక మంది నెటిజన్లు స్పందిస్తున్నారు. "నటి త్రిష విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు ఇంత ముఖ్యమైన కార్యక్రమంలో ఆయన భార్య, పిల్లలు లేకపోవడం చూసి చాలా మంది విచారంగా ఉన్నారు" అని ఒక నెటిజన్ రాసుకొచ్చారు. దీంతో పాటు 'ప్రతివాది విదేశాలకు వెళ్లడం, బహిరంగ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీనివల్ల పిటిషనర్, పిల్లలు పదేపదే అవమానానికి గురయ్యారు' మిగతా..2లో

### తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు
## శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ



మిగతాది 2లో

ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

**ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి:**

### నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..
### వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్



- జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
- జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్, మే 10: జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

### మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...
## ఆ పెద్ద మనసుతో సహకరించండి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్లే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మిగతా..2లో

### ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌తో మంత్రి కోమటిరెడ్డి భేటీ..
## తెలంగాణ ప్రాజెక్టులపై చర్చ



- ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోశ్ కుమార్ యాదవ్‌తో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు.
- ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

హైదరాబాద్, మే 10 : ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోశ్ కుమార్ యాదవ్‌తో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (Minister Komatireddy Venkat Reddy) (ఆదివారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. హైదరాబాద్‌లో మిగతా..2లో

### గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది.
కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్
పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్2025,
నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్2025 అవార్డుల్లో
దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది.

అమరావతి, మే 10 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు.. మిగతా..2లో

### గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది



గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు.
కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

హైదరాబాద్, మే 10: తెలంగాణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచిస్తున్నారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

**అభివృద్ధి చేసింది మేమే.. సమాధానం చెప్పండి!** మిగతా..2లో

### సింగపూర్‌లో మంత్రి
### నారా లోకేష్ పర్యటన...



- సోమవారం సింగపూర్‌లో పర్యటించనున్న మంత్రి నారా లోకేష్
- జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు
- ప్రముఖ సంస్థల సీఈవో, సీఎఫ్ఓలతో సమావేశం కానున్నారు
- డీపీ ఆర్కిటెక్ట్స్ ప్రతినిధులతోనూ భేటీ

### చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా
## భేటీ అయిన ప్రధాని మోదీ

- జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ
- ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్

**హైదరాబాదులో మోదీ పర్యటన**



మిగతాది 2లో

అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హైదరాబాద్ పర్యటకు విచ్చేశారు. ఈ క్రమంలో, జూబ్లీహిల్స్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబుతో మోదీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో ప్రధానంగా

### నాడు పీకలు కోసి..
### నేడు నీతులు మాట్లాడటమా?



- వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా
- విద్యా, వైద్య రంగాలను జగన్ సర్కార్ నాశనం చేసిందని ఆరోపణ
- ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టింది వైసీపీయేనని ఫైర్
- పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

## మొదటి పేజి తరువాయి

## చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయిన ప్రధాని మోదీ

ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాల నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, ప్రధాని మోదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గచ్చిబౌలిలో సింధు ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సింధు ఆసుపత్రిని పరిశీలించారు.

## సింగపూర్‌లో మంత్రి నారా లోకేష్ పర్యటన...

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. సోమవారం (మే 11) నాడు ఆయన సింగపూర్ లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎంటీఐ కార్యాలయంలో జరిగే జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం సింగపూర్‌లోని సన్ టెక్ సిటీలో వరుస భేటీలు జరపనున్నారు. మధ్యాహ్నం 1:30 గంటల నుంచి 2:30 గంటల వరకు కమోడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో, సీఎఫ్ఓలతో సమావేశమవుతారు. ఆ తర్వాత 2:30 నుంచి 3 గంటల వరకు డీపీ ఆర్కిటెక్ట్స్ సంస్థ ప్రతినిధులతో లోకేష్ భేటీ అవుతారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది.

## ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌తో మంత్రి కోమటిరెడ్డి భేటీ.. తెలంగాణ ప్రాజెక్టులపై చర్చ

పలు జాతీయ రహదారి ప్రాజెక్టులపై మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్ పనులు త్వరగా ప్రారంభించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ విజయవాడ చీఎ-65ను 8 లేన్ల విస్తరణపై చర్చించారు. డెత్ రోడ్‌గా మారిన చీఎ-65పై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. ఎల్బీనగర్ హయత్‌నగర్ మధ్య 7.1 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించినట్లు వివరించారు. నాగపూర్ తరహాలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలని కోరారు. ఇప్పటికే డీపీఆర్‌ని వీశీ=ఎఎకు పంపినట్లు వెల్లడించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు సంతోశ్ కుమార్ యాదవ్ తెలిపారు. మంత్రి కోమటిరెడ్డితో పాటు స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్ సహా ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్

జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడిపెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'.. 'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు. 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారు. కేరళలోనూ బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. నిధులు ఇచ్చేది మనం.. అభివృద్ధి చేసేదీ మనమే' అని అన్నారు.

## విజయ్ ప్రమాణ స్వీకారానికి భార్య, పిల్లలు గైర్హాజరు

అంటూ సంగీత విడాకుల పిటిషన్‌లో పేర్కొన్న విషయాలను గుర్తుచేశారు. "కొత్త సీఎం, కొత్త రాణి? దళపతి విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ అసలు కథ ముందు ఉంది! భార్య లేదు, పిల్లలు లేరు, కానీ విజయ్ తల్లితో త్రిష ఉన్నారు? ఇది విడాకుల వదంతులను నిజం చేయడమా లేక అనధికారిక నిర్ధరణా? మాటల కన్నా సంగీత గైర్హాజరే ఎక్కువగా మాట్లాడుతోంది!" అని మరో యూజర్ వ్యాఖ్యానించారు. కుటుంబం అందరి దృష్టిని ఆకర్షించాల్సి ఉండాలి. కానీ వారు ప్రమాణ స్వీకారానికే గైర్హాజరయ్యారు. విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఆయన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత, కుమారుడు జాసన్ సంజయ్, కుమార్తె దివ్య సాషా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇదిలా ఉంటే కార్యక్రమంలో మొత్తం దృష్టి అంతా త్రిష మీదకు మళ్లింది. తమిళనాడుకు ఇది నిజంగా ఎంజీఆర్ - జయలలిత లాంటి సంఘటనే" అని మరొకరు రాశారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు.

### పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు..

గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

### సీఎం చంద్రబాబుకు పవన్ అభినందనలు

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతి కోసం సీఎం అందిస్తున్న సహకారం కీలకమని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

## ఒకే చెట్టుకు 14 రకాల మామిడి పండ్లు- చూసేందుకు జనం క్యూ- ఓ రైతు ప్రయోగాల ఫలితం

ఏడాదిలో 6 నెలలు మామిడి పండ్లు కాస్తూనే ఉంటాయి

14 కొమ్మలకు 14 రకాల పండ్లు- రైతు ఉకాభాయ్ భట్టి సుదీర్ఘ ప్రయోగాల ఫలితమిది

ఏ రకం మామిడి చెట్టుకు ఆ రకం మామిడి పండ్లే కాస్తాయి. కానీ ఓ ప్రగతిశీల రైతు ఇంటి ప్రాంగణంలో ఉన్న మామిడి చెట్టుకు ఏకంగా 14 రకాల మామిడి పండ్లు కాస్తాయి. అత్యంత అరుదైన దేశీయ రకాల మామిడి పండ్లు ఈ చెట్టుకు కాస్తున్నాయి. సాధారణంగానైతే మామిడి సీజన్ 2-3 నెలలే. కానీ ఈ స్పెషల్ మ్యాంగో ట్రీపై 14 రకాల పండ్లు వేర్వేరు సమయాల్లో పూతకు, కాపునకు వస్తాయి. దాదాపు 6 నెలల పాటు నిరంతరం ఏదో ఒక రకం మామిడి పండ్లను ఈ చెట్టు ఇస్తూనే ఉంటుంది. ఇంతకీ ఈ విశిష్టమైన వృక్షం ఎక్కడుంది దీనికి 14 రకాల మామిడి పండ్లు ఎలా కాస్తున్నాయి? ఇందుకోసం ఆ ప్రగతిశీల రైతు ఏం చేశారు? ఈ కథనంలో తెలుసుకుందాం.

ఇలా సాధ్యమైంది?

గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా గిర్ కేసర్ రకం మామిడి పండ్ల తోటలకు నిలయం. ఈ జిల్లాలోని ధారి తాలూకా దిటాలా గ్రామానికి చెందిన ఓ ప్రగతిశీల రైతు పేరు ఉకాభాయ్ భట్టి. ఆయన ఇంటి ప్రాంగణంలో ఒక దేశీయ మామిడి చెట్టు ఉంది. ఆ చెట్టుపైనే 14 రకాల మామిడి పండ్లను పండించాలని ఉకాభాయ్ భావించారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా మల్టిపుల్ టాప్ వర్కింగ్ అనే ప్రత్యేకమైన అంటుకట్టే పద్ధతిని ఆయన ఉపయోగించారు. దేశీయ మామిడి చెట్టుకు ఉన్న ప్రధానమైన లావుపాటి కొమ్మలను కొంత ఎత్తులో కత్తిరించారు. కత్తిరించిన కొన్ని రోజులకు ఆ గాయాల భాగాల నుంచి కొత్తగా లేత కొమ్మలు పుట్టుకొచ్చాయి.గుజరాత్‌లోని ప్రసిద్ధ గిర్ కేసర్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 14 రకాల నాణ్యమైన మామిడి చెట్ల కొమ్మలను ఉకాభాయ్ సేకరించారు. చెట్టుకు ఉన్న 14 వేర్వేరు కొత్త కొమ్మలపై, సేకరించిన 14 రకాల మామిడి కొమ్మలను విడివిడిగా అంటుకట్టారు.

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు... ఆ పెద్ద మనసుతో సహకరించండి

### మొదటి పేజి తరువాయి

మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034



నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

## గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

### మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి కీలక గణాంకాలను వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఏకంగా రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగించిన కిషన్ రెడ్డి.. 'ఇవన్నీ రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? ఇది మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని, పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు.

గాంధీ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ

'పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

### ఎక్కడైనా బీజేపీదే విజయం!

దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటమే మా పనితీరుకు నిదర్శనమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత



ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచామని, ఈసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ విముక్తి చెందాలంటే అది కేవలం 'మోదీ గ్యారంటీ'తోనే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?

### మొదటి పేజి తరువాయి

అమరావతి : వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. "ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తప్ప జగన్ చేసిందేమిటి? రూ.8,480 కోట్ల అంచనాతో 17 కాలేజీల నిర్మాణానికి కేంద్రం నిధులు మినహా రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు" అని ఆరోపించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పనులు ఆలస్యమవుతాయనే ఉద్దేశంతోనే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని ఎంచుకున్నామన్నారు.



ఈ విధానం ద్వారా రెండేళ్లలో 2500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేటాయించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారు

జగన్ రెడ్డి హయాంలో విద్యా రంగం పూర్తిగా నాశనమైందని కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య విద్యా ప్రమాణాల్లో మూడో స్థానంలో ఉన్న ఏపీ, 2019-24 నాటికి 19వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు. "ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. వేలాది స్కూళ్లను మూసివేసి గ్రామీణ విద్యార్థులను చదువుకు దూరం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత 62 శాతానికి పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని 85 శాతానికి పెంచిన ఘనత నారా లోకేశ్‌ది. అధికారంలోకి రాగానే 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని తెలిపారు. జగన్ పాలనలో విద్యార్థులు కనీసం అంకెలు, అక్షరాలు కూడా గుర్తించలేని స్థితికి దిగజారారని 'అసర్' సంస్థ నివేదికను ఉటంకించారు. నాడు-నేడు పేరుతో రంగులేసుకుని వేల కోట్లు దిగమింగారని, ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.

ఆస్తులు తాకట్టు పెట్టింది మీరు కాదా?

పీపీపీ పేరుతో ఆస్తులు దోచిపెడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలను రవీంద్ర తిప్పికొట్టారు. రాష్ట్ర ఆస్తులను, చివరికి తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులను ప్రైవేటుకు కట్టబెట్టారని, అమరావతి భూములను తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఒక్క విశాఖలోనే కలెక్టరేట్‌తో సహా 13 కీలక ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రూ.1600 కోట్లు అప్పు చేశారని, దీనిని ప్రజాధనం దుర్వినియోగం అంటారని అన్నారు.

వ్యవస్థల విధ్వంసం, అరాచక పాలన

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవస్థల విధ్వంసం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని మంత్రి అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి, అమరావతిని చంపి, పోలవరాన్ని నాశనం చేశారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలపై దాడులు, ప్రశ్నించిన వారిపై హత్యలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. మద్యంపై వేల కోట్లు దండుకుని, ఆ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని అన్నారు. చివరికి ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును అమ్మేయడానికి కూడా ప్రయత్నించిన నీచుడు జగన్ అని, ఈ దుర్మార్గాలను నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యమే బట్టబయలు చేశారని పేర్కొన్నారు. "చిన్నప్పుడు చదువుకున్న శాకాహారిగా మారిన మొసలి కథలా వైసీపీ నేతల కబుర్లు ఉన్నాయి. అడుగడుగునా అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు" అని కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు.

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

### మొదటి పేజి తరువాయి

హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు. పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.



సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

## రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే శక్తివంతం

### మొదటి పేజి తరువాయి

అన్నారు. సమాజాన్ని ఏకం చేయడంలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ విశేష పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఆదివారం బెంగళూరు పర్యటనలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా నిర్మించిన ధ్యాన్ మందిర్ ను ప్రారంభించారు. అనతరం మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ పురాతన సంప్రదాయాల నుంచే స్ఫూర్తి కొనసాగుతోంది. ఆ స్ఫూర్తితోనే 45 ఏళ్ల క్రితం శ్రీశ్రీ రవిశంకర్ 45 ఏళ్ల క్రితం ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనే విత్తనం నాటారు. ఈరోజు అది మహా వటవృక్షంలా ఎదిగింది. ఏ ఉద్యమమైనా సమాజ శక్తి తోడైతేనే విజయం సాధిస్తుంది. ప్రతి ముఖ్యమైన కార్యక్రమానికి సమాజ శక్తిని మేల్కొలపడం అత్యవసరం. నేను ఎప్పుడూ ఒక విషయాన్ని నమ్ముతాను. రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే ఎక్కువ శక్తివంతం. దేశ నిర్మాణంలో ప్రజలు చురుకుగా పాల్గొంటేనే ఏ ప్రభుత్వం విజయవంతమవుతుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



'తన కోసం కాదు- ఇతరుల కోసం జీవించడం'

భిన్నత్వంలో ఏకత్వమే మన దేశాన్ని కలిపి ఉంచుతోందని ప్రధాని మోదీ అన్నారు. 'భారత్ అనేక వైవిధ్యాలతో నిండిన దేశం. ఎన్నో భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు, పూజా విధానాలు ఉన్నాయి. ఈ అంతా కలిపి ఉంచే మూల సూత్రం ఏమిటన్న ప్రశ్న మనలో తలెత్తుతుంది. దానికి సమాధానం మన కోసం కాకుండా ఇతరుల కోసం జీవించడం. సంకల్పం స్పష్టంగా ఉండి, సేవాభావంతో పని చేస్తే ప్రతి ప్రయత్నం మంచి ఫలితాలనే ఇస్తుంది.' అని మోదీ చెప్పారు. సభ జరిగిన ప్రాంగణంలోని పద్మాకార పైకప్పును ప్రస్తావిస్తూ ప్రధాని సరదాగా వ్యాఖ్యానించారు. 'ఇంకేం జరిగినా మనమందరం కమలం నీడలోనే ఉన్నాం. గురుదేవ్ ఆశీస్సులతో ఈ కమలం దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది' అని పేర్కొన్నారు.

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రగామి : మోదీ

డిజిటల్ యుగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కూడా ప్రధాని ప్రస్తావించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. స్టార్టప్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మౌలిక వసతులు, అంతరిక్ష సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుత పురోగతి సాధిస్తోందని తెలిపారు. ఈ విజయాల వెనుక యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత్ కేవలం శాస్త్రీయ ఆవిష్కరణల్లో భాగస్వామి మాత్రమే కాదని, అనేక రంగాల్లో నాయకత్వం వహిస్తోందని అని మోదీ పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా దూరంగా ఉన్నవారు కూడా వెంటనే కలిసే పరిస్థితి వచ్చిందని, అయితే ప్రపంచంతో అనుసంధానం ఎంత ముఖ్యమో మనతో మనం అనుసంధానం కావడం కూడా అంతే అవసరమని ప్రధాని వ్యాఖ్యానించారు. మానసిక ప్రశాంతత కలిగిన, సామాజిక బాధ్యత గల యువతే వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. యోగా, ధ్యానం, మానసిక ఆరోగ్య కార్యక్రమాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు.

## శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం కామవరపుకోట మండలం రామన్నపాలెం వాస్తవ్యులు జాలపర్తి కృష్ణమూర్తి దంపతులు రూ.1,16,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ ఐవి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.



దాతకు బాండ్లను అందజేస్తున్న సూపర్నెంట్ ఐ వి రామారావు.

## శ్రీవారి విమాన గోపురానికి విరాళం.



దాతకు బాండ్లు అందజేస్తున్న సూపర్నెంట్ ఐవి రామారావు.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపురానికి ఆదివారం చింతలపూడి మండలం ఎండపల్లి వాస్తవ్యులు గద్దె రాజశేఖర్ దంపతులు రూ.1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ ఐవి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, విమాన గోపుర బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా... సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులర్పించిన శివారెడ్డి





జనసముద్ర న్యూస్, మాచర్ల, మే 10:

భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త,కవయిత్రి, సావిత్రిబాయి పూలే. ఆమె వర్ధంతిని ప్రతి సంవత్సరం మార్చి 10వ తేదీన జరుపుకుంటారని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళా దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పించి మాట్లాడుతూ.. స్త్రీవిద్య, దళిత హక్కుల కోసం ఆమె చేసిన కృషి అమోఘం. ఆమె అక్షరాలే ఆయుధంగా, ధైర్యమే దీపంగా సమాజంలోని అజ్ఞానంపై పోరాడారు. జ్యోతీరావు పూలే తో కలిసి బలహీన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించారు. కుల, మత వివక్షతలకు వ్యతిరేకంగా, స్త్రీ విద్యా వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 10వ తేదీన ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. స్త్రీ విద్యను ప్రోత్సహించడం, ఆమె ఆశయాలను గుర్తు చేసుకోవడం ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని శివారెడ్డి అన్నారు.

## నకిలీ విలేకరుల దందా కలకలం.

**-ఐడీ కార్డులు లేకుండా తిరుగుతూ డబ్బు వసూలు :**
**-అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన.**

కుందుర్పి, మే,10, (జనసముద్రం న్యూస్):

ఐడీ కార్డులు లేకుండా విలేకరులమంటూ తిరుగుతున్న కొందరి వ్యవహారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారిక గుర్తింపు కార్డులు లేకుండానే కొందరు వ్యక్తులు మీడియా ప్రతినిధులమని చెప్పుకుంటూ దుకాణాలు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు వెళుతున్నట్లు సమాచారం. కొందరు ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**.స్థానికుల ఆవేదన:**

స్థానికుల సమాచారం మేరకు, విలేకరులమంటూ తిరుగుతున్న ఈ వ్యక్తులు తమకు సంబంధించిన మీడియా సంస్థ వివరాలు లేదా ఐడీ కార్డులు చూపించలేకపోతున్నారు. దీంతో నిజమైన జర్నలిస్టుల ప్రతిష్ట దెబ్బతింటోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పోలీసుల సూచన:**

ఈ ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అసలైన విలేకరులు తమ సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని అధికారులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెవెన్యూ పోలీసులు నకిలీ విలేకరుల దందా అడ్డు కట్టు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చూపిన వర్షాశ్రీ ని అభినందించిన అఖిల భారత కోలి సమాజ్ సభ్యులు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, మే 10:

అఖిల భారతీయ కోలి సమాజ్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం లో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600/536మార్కులు సాధించిన సాగిన బోయిన ప్రసాద్, శ్రీమతి నందిని ల కుమార్తె వర్షాశ్రీ నీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబరరౌతు పూర్ణయ్య (మాజీ సర్పంచ్ పేట సన్నిగండ్ల గ్రామం), తోకల శ్రీనివాస్ రావు ముదిరాజ్ (సంక్షేమ సంఘం నాయకులు), నాగేటి పుల్లయ్య ముదిరాజ్(కారంపూడి పట్టణ ముదిరాజు సంక్షేమ సంఘం నాయకులు), నాగేటి రామారావు ముదిరాజ్(కారంపూడి పట్టణ ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు), తూము శ్రీనివాస్ ముదిరాజ్ (పిసిసి మెంబర్, అఖిల భారతీయ కోలి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి (ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంక్షేమ సంఘం) పాల్గొన్నారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి మోడీ ఆర్థిక విధానాల్ని తిప్పి కొట్టాలి

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 10 :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరసిర పోరాటాలకు సిద్ధం కావాలి
ఏ ఐ టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్స్ వెంకటసుబ్బయ్య పిలుపు

పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ 31వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ మహాసభ పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని అరండల పేట ఏంజెల్ టాకీస్ వద్దగల యూనియన్ ఆఫీస్ ఆవరణలో జరిగాయి. ఈ మహాసభకు టీ.శేషయ్య యూనియన్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఎస్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్ రైట్ కెనాల్ పరిధిలోని లస్కర్లు. వర్క్ ఇన్స్పెక్టర్, ఉమెన్ మజ్దూర్ లు, వాచ్ మెన్ లు అందరూ పాల్గొని మహాసభల జయప్రదం చేశారని అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలను పరిష్కారం చేయటంలో పూర్తిగా విఫలం చెందాయని, ఆనాడు నాగార్జునసాగర్ గా





ఉన్న ఉద్యోగస్తులు అందరిని ఏఐటియుసి ఆధ్వర్యంలో పర్మినెంట్ చేసిన చరిత్ర ఏఐటియుసి నాయకులకుఏఐటియుసికిదక్కుతుందని, గంగోపాధ్యా య కమిటీని అడ్డుకొని ఉద్యోగాలు సాధించడం జరిగిందని, కార్మిక శ్రేయస్సు కోసం వర్గ పోరాటాలని అలవర్చుకోవాలని, అందరితో కలిసి పోరాటాల ముందుండాలని, ప్రపంచంలో, దేశంలో ఏం జరుగుతుందో మనందరికీ తెలుసు అని, రానున్న కాలంలో మన యూనియన్ మరిన్ని పోరాటాలకి సిద్ధం కావాలని, సమస్యలను పరిష్కారంచేయటంలో మీరందరూ ముందుండాలని, నీటి పారుదల రంగంలో మన యూనియన్ కార్మికులు కీలకపాత్ర పోషించారని, రానున్న కాలంలో రాజీలేని పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ జండాని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు ఆవిష్కరించారు. యూనియన్ నివేదికని జనరల్సెక్రటరీ ఉప్పలపాటి రంగయ్య ప్రవేశపెట్టగా అమరవీరులకు సంతాప మహాసభ తరపున తెలియజేశారు. మహాసభ తరపున తీర్మానాల్ని చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ కే బుడే, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎల్.శాంతి, ఎం. బాబురావు, కాసా సాంబయ్య, యూనియన్ కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సూరి, నిరీక్షణ రావు, జివి సుబ్బయ్య, సోమేశ్వర రావు, ఆర్.సి.హెచ్.సుబ్బారావు, కేవీ.సుబ్బారావు పి.సుబ్బలక్ష్మి, అంకమ్మ, కోయి శ్రీను ఎస్.కె చిన్న జాను సైదా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పోరాట ఫలితమే మేడే దినోత్సవం...

**-కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి..**
**-దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.**

దామరచర్ల మండలం.మే 10.(జనసముద్రం న్యూస్):

ప్రపంచ శ్రామిక ప్రజలు చిందించిన నెత్తుటి త్యాగాలకు గుర్తుగా అరుణ పతాకం రెపరెపలాడిందని నాటి పోరాటంలో అసువులు బారిన కార్మిక ప్రాణ త్యాగాల సాక్షిగా నేడు మనం జరుపుకుంటున్న మేడే దినోత్సవం అని దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ గుర్తు చేశారు,ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో సిపిఐ గ్రామ కార్యదర్శి ధనావత్ బుజ్జి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఇట్టి కార్యక్రమంలో దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మి



నరసింహారెడ్డి హాజరై కార్మికుల సమక్షంలో ఎర్రజెండాను ఎగరవేశారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ 1886 మే 1న చికాగో నగరంలోని హే మార్కెట్లో నాడు 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి నిరసన పోరాటంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎంతోమంది కార్మిక సోదరులు అమరులయ్యారని ఆనాడు చిందించిన నెత్తురు ఎర్రని గుడ్డతో యావత్ ప్రపంచం కార్మికులు ఐక్యంగా స్పందించి నినాదించారని అన్నారు,నాటినుండి 140 సంవత్సరాలుగా యావత్ ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారిందని నాడు 18 గంటలు నిరసనతో 8 గంటల పని దినంగా మారిందని తెలిపారు,నేడు భారతదేశంలో ప్రధాని మోడీ పారిశ్రామిక పెట్టుబడుదారుల పక్షాన చేరి మళ్ళీ 12 గంటల పని దినాన్ని ఏర్పాటు కోసం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చేందుకు ప్రయత్నించి పెట్టుబడుదారులను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు,ఏది ఏమైనా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునేంతవరకు సిపిఐ ఉధృతమైన పోరాటాలు నిర్వహించేందుకు వెనకాడబోదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య,శుద్ధమైన రాములు,లక్ష్మయ్య,రవి నాయక్,కమిలి,సైదా నాయక్,జంబ్లీ,పీక్యా,భరత్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక -మొగల్తూరు హై స్కూల్ ఆవరణలో పండగ వాతావరణం

మొగల్తూరు మే 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో శ్రీ పెనుమత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆదివారం 2005 - 2006 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ అధ్యక్షతన నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా సమావేశమై ఆనాటి పూర్వపు జ్ఞాపకాలు సంతోషంతో నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వపు గురువులు విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు చెన్నాప్రగడ రామచంద్రరావు, విక్టరీ బాబు, ఎమ్మెస్సార్ కె ప్రసాద్, నాగరాజు, నాగరాజు కుమార్, మానేపల్లి గుణ సూర్యలక్ష్మి, వెంకట్రావు, కాళీపట్నం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రాజేశ్వరరావు తదితరులకు పూర్వపు విద్యార్థులు పాదాభివందనం చేసి ఆశీర్వచనం తీసుకుని శాలువాలతో ఘనంగా సత్కరించి పూలదండలు వేసి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. పూర్వ విద్యార్థులు సమావేశం అవ్వడానికి పూర్తి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేసిన ప్రముఖ



పూర్వపు విద్యార్థి గ్రంధి మనోజ్ ను సహచర పూర్వక విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఇంత ఘన కార్యక్రమం పూర్తి ఏర్పాట్లు చేయడానికి సహకరించి నందుకు పూర్వపు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థులు రెండు ఇనుప బీరువాలు అందజేస్తున్నట్లు ప్రకటించినందుకు హైస్కూల్ పూర్వపు విద్యార్థి, ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ 2005 - 2006 పూర్వపు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషకరమైన వాతావరణంలో



ఆనందంగా గడిపారు.

## కీ.శే. శేషగిరి జయలక్ష్మి గారి జ్ఞాపకార్థం తనయుడు నాగేశ్వరరావు ప్రత్యేక అన్నదానం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మే 10(రైల్వేకోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)

ఆంధ్ర ప్రదేశ్ ఏలూరు జిల్లా ఏలూరు టౌన్ వాస్తవ్యులు శేషగిరి నాగేశ్వరరావు శేషగిరి శ్రీదేవి దంపతులు మరియు కుటుంబ సభ్యులు శేషగిరి నాగేశ్వరరావు గారి తల్లి కీర్తిశేషులు శేషగిరి జయలక్ష్మి గారి జ్ఞాపకార్థం
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు



10-05-2026 ఆదివారం రోజున ప్రత్యేకమైన ఆదివారం స్పెషల్ భోజనాలతో మధ్యాహ్నం 12:30 ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం ప్రత్యేకంగా ఒక ప్రకటనల్లో తెలిపారు
ఆ దారిన వెళ్లే బాటసారులు, ఆ దారిన వెళ్ళు చిరు వ్యాపారులు, ఆ చుట్టుపక్క ప్రాంతాల నివాసులు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం లో ఆకలి తీర్చుకన్నారు గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా కల్పించారు
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్
9703105755,9030068619,8919311024, 9440883354.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామానికి చెందిన డొంకేని లత – నర్సింహ స్వామి గౌడ్ దంపతుల కుమారుడు లోకేష్ గౌడ్ – అశ్వితల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్,బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్





అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు పాలకూర హైమావతి జంగయ్య గౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,ఉపసర్పంచ్ పాలకూర సాయి గౌడ్,జమీలాపేట్ మాజీ సర్పంచ్ కొమ్మిడి సుభాష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్,పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోయిన్,యువజన నాయకులు జిట్టా జశ్వంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కొలిచెలిమే మల్లేష్,బర్ల మల్లికార్జున్ రెడ్డి,నాయకులు పొగాకు సత్యనారాయణ,కడారి మహేష్,బొర్ర గండయ్య,గంగాధరి శంకరయ్య,ఆముదాల శేఖర్ గౌడ్,డొంకెని శశికాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండ్ పెల్లి గ్రామంలో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**-జై హనుమాన్,జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన గ్రామం**
**-21 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ఏర్పాటు**
**-ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి**

**బైంసా జనసముద్రం న్యూస్ ప్రతినిధి మే 10**
భైంసా మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ ,బీజేపీ యువ నాయకులు,బాజీరావులియం వెంకట్ రెడ్డి(కో ఆపరేట్ బ్యాంక్ మాజీ చైర్మన్), యం గంగసాగ్.ర్ రెడ్డి ఎంపీడీఓ మామడ, బామ్ని రాజన్న రూరల్ ఎస్సై సుప్రియనిర్మల్ జిల్లా భైంసా మండలంలోని పెండ్ పెల్లి గ్రామంలో ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం మరియు పూజలు నిర్వహించి 21 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన వేడుక. ఘనంగా నిర్వహించారు,గ్రామమంతా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగింది గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు







నిర్వహించారుగ్రామమంతా పండుగ వాతావరణాన్ని నెలకొంది పూజానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో , మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిభైంసా మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ ,బీజేపీ యువ నాయకులు,బాజీరావులియం వెంకట్ రెడ్డి(కో ఆపరేట్ మాజీ చైర్మన్), యం గంగసాగర్ రెడ్డి ఎంపీడీఓ మామడ, బామ్ని రాజన్నఎస్సై సుప్రియసర్పంచ్ దేశెట్టి శ్రీనివాస్,ఉప సర్పంచ్ జాదవ్ గంగూబాయి దిగంబర్, ఆత్మూరు రుక్మ సాయన్న(అన్నదాన ధాత ) వీడీసీ సభ్యులు, జాదవ్ గంగాధర్ పటేల్,సామ రామచందర్ రెడ్డి,తరోదమంనర్సయ్యా ,బిళ్ళ రతన్,ఏం, మహేందర్,బీ, భోజన్న, సీ కిషన్,టీ లక్ష్మణ్, ఏం అనిల్,ఎస్ మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు

# పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు: దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.

**నిర్మల్ జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి మే 10**
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు.

ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు



అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు.





ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం

**మే 10 జనసముద్రం న్యూస్ సింగరాయకొండ ఉమ్మడి ప్రకాశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎస్ ఎమ్ ఓ కొండపి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పి ఎమ్ ఎస్ ఎమ్ ఏ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడుడాక్టర్, ధీరేందర్ డి.డి.ఓ , ఎస్ ఎం ఓ. డాక్టర్, వంశీధర్ పాల్గొని గర్భిణీ స్త్రీలు గర్భం దాల్చిన తొలి రోజు నుంచి కాన్పు జరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా వివరించారు. డాక్టర్ వంశీధర్ మాట్లాడుతూ, ప్రతి నెల 9. మరియు 10. తేదీలలో గర్భవతులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇవ్వడం, గర్భధారణ సమయంలో మహిళలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్ మరియు కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వినియోగించడం, రక్తహీనత సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, అధిక శ్రమ చేయకూడదని, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.

అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, బీపీ, షుగర్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే గుర్తిస్తే తల్లి మరియు శిశువు



ఆరోగ్యాన్ని కాపాడవచ్చని వివరించారు. గర్భిణీలు సమతుల్య ఆహారంలో పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం అందిస్తున్న ప్రత్యేక వసతుల గురించి కూడా డాక్టర్ వంశీధర్ వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు, ప్రసవ సేవలు, అంబులెన్స్ సౌకర్యం, అవసరమైన మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదనంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ఆరోగ్య పథకాల ద్వారా గర్భిణీ స్త్రీలు లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరాయకొండ పరిధిలోని ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తూ, సమయానికి ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్య సేవలు అందేలా చేస్తున్న సేవలను వైద్యులు





అభినందించారు.కార్యక్రమం చివరలో గర్భిణీ స్త్రీల సందేహాలకు వైద్యులు సమాధానాలు ఇచ్చి, తల్లి మరియు శిశువు ఆరోగ్యం పట్ల ప్రతి కుటుంబం ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం గర్భిణీ స్త్రీల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా సల్లాపురమ్మ పూజలు

**శ్రీ సత్య సాయి జిల్లా జనసముద్రం న్యూస్**
**అమడగూరు మండలం మే 9వ తేదీ శనివారం**
అమడగూరు మండలంలోని పూలికుంటపల్లి గ్రామం లోని సల్లాపురమ్మ దేవతకు ఘనంగా పూలుకుంటపల్లి చెరువులు పూజలు నిర్వహించారుఈ సందర్భంగా దూదరగు ట్టుపల్లి గ్రామస్తులు మరి మేకల లక్ష్మీనారాయణ కక్కల లక్ష్మీదేవి యనమల నరసింహులు ఉద్దాల రామానుజులు ఆదెమ్మ లక్ష్మీదేవిఇందరమ్మ మద్రిమేకల కిష్టప్ప రెడ్డమ్మ దేవుని కీర్తనలు భజనలు చెరువులో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దేవుడు ప్రజలందరికీ సల్ల దీవెనలు కావాలభజనలు చేశారుఈ కార్యక్రమంలో



యనమల గంగులప్ప యనమల సరస్వతిసీతారాము రమణమ్మ ఉద్దాల పెద్ద నరసింహులు ఎర్ర గంగమ్మ అక్కులమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లె బైపాస్ రోడ్డులో ఐచర్ను ఢీకొన్న లారీ:16 మంది బోయకొండ గంగమ్మ తల్లి భక్తులకు గాయాలు.



**జనసముద్రం న్యూస్, మే 10:-**
మదనపల్లి నూతన బైపాస్ రోడ్ లో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ఇందులో 16 మందికి గాయాలు అయ్యాయి. బాధితులు అనంతపురం జిల్లా, పుట్లూరు మండలం, కడవకల్లుకు చెందిన ఒకే కుటుంబంలోని వారంతా బోయకొండ గంగమ్మ దర్శనం కోసం ఐచర్ మరియు బొలెరో లో బయలుదేరి మార్గమధ్యం మదనపల్లి న్యూ బైపాస్ రోడ్ రాయలవుడ్ వద్ద గుర్తు తెలియని లారీ గుద్ది వెళ్ళిపోయింది. గాయపడ్డ వారిని జిల్లా ఆసుపత్రి, మదనపల్లి కి తరలించి వైద్యం అంశీదిస్తున్నారు . ఎవరికి ప్రాణాపాయం జరగలేదని రెండవ పట్టణ సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆ వెంటనే స్థానిక జిల్లా అస్పత్రికి చేరుకొని ఘటన గల కారణాలపై బాధితులను ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని కోరారు.

# పల్లెటూరిలో విరిసిన విద్యా కుసుమం

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 10 :**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన పూజల కృష్ణయ్య నాగలక్ష్మి దంపతుల కుమార్తె ప్రవళిక పట్టణానికి దూరంగా మారుమూల పల్లెటూరులో పుట్టి, ప్రభుత్వ పాఠశాలలో చదివి, పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 564 మార్కులు సాధించింది. విషయం తెలుసుకున్న ముదిరాజ్ నాయకులు ప్రవళికని మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం మాడెబోయిన గురు ప్రసాద్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యశించి సివిల్స్ లేదా గ్రూప్ 1 స్థాయిలో కొలువు సాధించి అందరికి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి గుంటూరు జిల్లా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు





మాడెబోయిన గురు ప్రసాద్ ముదిరాజ్, పూజల సరవయ్య ముదిరాజు, జిల్లబోయిన అంజి ముదిరాజ్, జిల్లబోయిన సాయిలు ముదిరాజ్, తాళ్ల చిన్న శ్రీను ముదిరాజ్ మరియు పలువురు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.



దాతకు బాండును అందజేస్తున్న సూపర్నెంట్ కిషోర్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఆదివారం తాడేపల్లిగూడెం వాస్తవ్యులు నులి నారాయణ వర ప్రకాష్ కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని అన్నదాన కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ కె కిషోర్ దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఈనెల 15న ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే : కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, మే 10: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతినెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ నెల 15న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, సంఘాలు తమ సమస్యలు, వినతులను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావడానికి ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తుగా ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు, సంఘాలకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఈ నెల 19లోపు ఫీజులు చెల్లించాలి

**జన సముద్రం న్యూస్ మే 10 దేవరకొండ. జిల్లా. నల్గొండ**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ ( బిఏ బీకాం. బీఎస్సీ ) కోర్సుల్లో 2. 4. 6. సెమిస్టర్ పరీక్ష ఫీజులను ఈనెల 19 లోపు ఆన్లైన్లో చెల్లించుకోవాలని ఎం.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్ ) ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి తెలిపారు. పూర్తి వివరాలకు సహాయ కేంద్రం -121 కోఆర్డినేటర్ డాక్టర్ వి మకట్లాల్
సెల్ నెంబర్ :7382929721 ఫోన్ నెంబర్ సంప్రదించాలని సూచించారు



## మల్లన్న పండుగ ఎల్లమ్మ దేవతల కళ్యాణోత్సవానికి హాజరైన గోలి పింగల్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల కేంద్రములో యువజన నాయకుడు బొర్ర వెంకట్ రెడ్డి స్వగృహం నందు నిర్వహిస్తున్న మల్లన్న పండుగ మరియు ఎల్లమ్మ దేవతల కల్యాణోత్సవ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,నాయకులు కాసుల సత్యనారయణ గౌడ్,లక్ష్మిదేవి గుడెం ఉపసర్పంచు మహిపాల్ రెడ్డి,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్,నాయకులు మల్లెల బాస్కర్,ఎలుగుల నరేందర్,మల్లారెడ్డి,డికొండ సాయి తదితరులు పాల్గోన్నారు.

## రిపోర్టర్ జహంగీర్ ని పరామర్శించిన టీజేఏ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వార్త రిపోర్టర్ పొన్నాగాని జహంగీర్ గౌడ్ తల్లి చంద్రకళ ఇటీవల స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆదివారం రోజున జర్నలిస్ట్ జహంగీర్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేఏ జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం బోర్ వెల్ ఏర్పాటు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 10,3026:**
భీమారం మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య ఉందని చెన్నూర్ శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే భీమారం గ్రామపంచాయతీకి ఐదు బోర్ వెల్ పాయింట్స్ ఇవ్వడం జరిగిందని భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చంద్ అన్నారు, ఆదివారం రోజున భీమారం గ్రామపంచాయతీ పదో వార్డు బోయవాడలో బోర్ వెల్ పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోడేటి రవి, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్ నాయక్,ఉష్క మల్ల శ్రీనివాస్ , కోలా కిష్టయ్య, వేల్పుల పర్వతాలు, వార్డు సభ్యులు భోగే సునీత, ఏసు కుమార్, దార వేణి తిరుపతి, జోడు సంపత్, బర్ల మహేష్, పాల్గొన్నారు




## మోడీ సభకు ఉత్సాహంగా బయలుదేరిన కార్యకర్తలు



-శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కుతరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

**ఎల్కతుర్తి మే 10(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి సికింద్రాబాద్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్న భారీ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా వాహనాల్లో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు బయలుదేరారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ప్రధాని మోడీ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నాయకులు, యువ నాయకులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రాణానికి రక్షణ కవచంలా విద్యుత్ విశ్లేష్యాలు (ఎలక్ట్రోలైట్స్)!




**జనసముద్రం న్యూస్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి**
**తేదీ: 10 మే, 2026**
గుంటూరు:మనిషి శరీరం ఒక అద్భుతమైన నిర్మాణం. మన శరీరం సక్రమంగా పనిచేయడానికి అత్యంత కీలకమైన లవణాల ప్రాముఖ్యత గురించి ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, క్లోరైడ్ వంటి ఖనిజ లవణాలు మన శరీర జీవక్రియలను, నాడుల వ్యవస్థను మరియు కండరాల పనితీరును నిరంతరం నియంత్రిస్తుంటాయి.
శరీరంలో లవణాలు ఎప్పుడు తగ్గుతాయి?
వాంతులు, విరేచనాలు, అధిక జ్వరం, అతిగా శ్రమించడం లేదా కొన్ని రకాల మందుల వాడకం వల్ల శరీరంలో ఈ ముఖ్యమైన లవణాల స్థాయిలు పడిపోయే అవకాశం ఉంటుంది. ఈ లోపం తలెత్తినప్పుడు శరీరం తీవ్ర అసౌకర్యానికి గురవుతుంది.

**లోపం తలెత్తితే కనిపించే లక్షణాలు:**
మతిమరుపు లేదా అయోమయంగా అనిపించడం.
తీవ్రమైన నీరసం మరియు అలసట.
తల తిరగడం మరియు కళ్లు తిరగడం.
గుండె కొట్టుకునే వేగంలో మార్పులు రావడం.
కండరాలు పట్టుతప్పడం లేదా బలహీనపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**జాగ్రత్తలు తప్పనిసరి:**
శరీరంలో ఈ లవణాల లోపం ఏర్పడితే అది ప్రాణాపాయానికి దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎండలో తిరిగేటప్పుడు లేదా నీరసంగా ఉన్నప్పుడు తగినంత నీటితో పాటు లవణాలు సమృద్ధిగా ఉండే పానీయాలు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరం.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,
## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 10, 2026:**
మంచిర్యాలజిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లాలోని దండేపల్లి మండలం తాళ్లపేట్, నాగసముద్రం, మాకులపేట్, లింగాపూర్, మామిడిపల్లి-1, మామిడిపల్లి-2, దండేపల్లి వరి కొనుగోలు కేంద్రాలు, లింగాపూర్ గోదాంను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థ లు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ వరి ధాన్యం లోడింగ్ పనులను మరింత వేగవంతం చేయాలని, రైతులు ఎక్కువసేపు నిరీక్షించకుండా వెంటనే లారీలలో లోడింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, సంచులను నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా నింపాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. దండేపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాల కొరతపై స్పందించి బెల్లంపల్లి ఏఎంసీ గోదాం నుండి కొత్త తూకం యంత్రాలను వెంటనే తెప్పించాలని నిర్వాహకులకు సూచించారు. మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన లారీలు అందుబాటులో ఉండేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సమన్వయంతో తీసుకోవాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, తహసిల్దార్ రోహిత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి విజయ్ ప్రసాద్, డీపీఎం శంకరయ్య, ఏపీఎం, స్థానిక సర్పంచ్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు పాటించాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**
జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 10, 2026: మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్సెట్టిపేట మండలం ఇటిక్యాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలులో నెలకొన్న సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేయాలని, కొనుగోలు అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి లతో కలిసి మండలంలోని కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ అంశాలపై సమీక్షించారు. అకాల వర్షాల కారణంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తడవకుండా రైతుల సంక్షేమం లో భాగంగా గోదాములలో నిలువ చేయడం జరుగుతుందని, లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లులు, లారీలు, హమాలీలు, కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
అనంతరం జైపూర్ మండలం ఇందారం, రామారావుపేట లోని సుముఖ గోదామును కార్మిక శాఖ సహాయ కమీషనర్ తో కలిసి సందర్శించి మిల్లర్, గోదాము నిర్వాహకులతో మాట్లాడి ధాన్యం దిగుమతిపై పలు సూచనలు చేశారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారం వచ్చిన లారీల నుండి ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రేబాలవారి వీధిలో ఏర్పాటుచేసిన మినీ ఫంక్షన్ హాల్ మరియు పార్క్ ను నెలాఖరు లోపల పూర్తి చేసి 8 మరియు 10 డివిజన్ల ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తా -రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు, మే 10, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఆదివారం మంత్రి నారాయణ రేబాల వారి వీధిలో ఏర్పాటు చేసిన పార్కు పనులను మరియు మినీ ఫంక్షన్ హాల్ పనులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సర్వేపల్లి కాలువ మీద ప్రచారం చేస్తున్న సమయంలో ఒక కుర్రాడు తనని పార్కు అవసరం ఉందని కోరాడని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటు వెంటనే పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందులో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు మగవారికి ఆడవారికి వేరువేరుగా జిమ్ములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నామినల్ రుసుముతో మినీ ఫంక్షన్ హాల్ ను అందుబాటులోకి తెచ్చామని అందులో 300 నుంచి 500 మంది వరకు సరిపడే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రమైన టాయిలెట్స్ తో పాటు అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అనుకున్న దానికన్నా ఎక్కువగా గుత్తేదారులు ఫంక్షన్ హాల్ను బాగా తీర్చిదిద్దారని గుత్తేదారులను ప్రశంసించారు . బర్త్డే పార్టీలు చిన్న చిన్న ఫంక్షన్లకు ఈ ఫంక్షన్ హాల్ సరిపోతుందని ఆయన అన్నారు.54 డివిజన్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటోల రీఛార్జింగ్ యూనిట్కు సంబంధించి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 200 పైచిలుకు కరెంటు తో నడిచే ఆటోలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇళ్ల నుండి చెత్తను సేకరించి కాంట్రాక్టకు అందజేయడం జరుగుతుందన్నారు. దొంతాలీ వద్ద డంపింగ్ యార్డ్ లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను అదేవిధంగా సాలిడ్ వేస్ట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్లాంటును రానున్న రెండు సంవత్సరాలలో ప్రారంభించనున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ మాట్లాడుతూ ఎనిమిదో డివిజన్లోని రేపాల వారి పార్కును అభివృద్ధి పరచడంలో మంత్రి నారాయణ గారి చొరవ అభినందనీయమని అన్నారు. పార్టీలకు మరియు ఫంక్షన్లకు నామినేట్ చార్జీలు వసూలు చేయడంతో పాటు అత్యధిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రి నారాయణ పదవి బాధ్యతలు చేపట్టినట్టునుండి సి ఎస్ ఆర్ ఫండ్స్ ను ఎక్కువగా తీసుకుని వచ్చి నగర అభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.








Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram